విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 09, మే 2024

అకాల వర్షం.. అపార నష్టం

- నష్టపోయిన మామిడి రైతులను పలకరించే అధికారులు ఎక్కడ?
- పాణ్యం మండలంలో వందల ఎకరాలలో మామిడి రైతులు నష్టపోయిన వైనం

విశాలాంధ్ర-పాణ్యం : గత రాత్రి వీచిన భారీ ఈదురు గాలులు వర్షాలతో పాణ్యం మండలంలో సుమారు వందల ఎకరాలలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పొట్టకూటి కోసం మామిడి తోటలను లక్షలాది రూపాయలకు కౌలుకు తీసుకుని సాగు చేశారు.పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి కన్ను ఎర్రజేయడంతో చేతికి వచ్చిన పంట కాస్త నేలపాలు అయింది.దీంతో పాణ్యం మండలంలో మామిడి రైతులు తీవ్ర ఆందోళనకు గురవు తున్నారు. లక్షల్లో తెచ్చిన పెట్టుబడులు, కౌలు మొత్తం ఎలా చెల్లించాలో దిక్కుతోచని స్థితిలో అయోమయంలో రైతులు ఉన్నారు. మండలములో ఇంత నష్టం వాటిల్లిన ఇంతవరకు హార్టికల్చర్ అధికారులు రైతులను పలకరించిన పాపాన పోలేదని రైతులంతే అంతా చులకన అని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.మామిడి పూత దశలో ఆర్టికల్చర్ అధికారులు రైతులకు తమ విలువైన సూచనలు,సలహాలు ఇచ్చిన దాఖలాలు ఏ రోజు లేవు. కనీసం ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు అందుకు సంబంధించిన ఆర్టికల్చర్ అధికారులు క్షేత్రస్థాయిలో మామిడి తోటలను పర్య వేక్షించి, నష్ట వివరాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి. కానీ మండలంలో 24 గంటలు గడిచిన ఏ ఒక్క అధికారులు కూడా ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను అందుకు సంబంధించిన తోటలను పరిశీలించకపోవడంపై అధికారులు అంతులేని నిర్లక్ష్యం స్పష్టంగా

అవకతమవుతుంది. ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టర్ స్పందించి నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి - కౌలు రైతు కంచె ప్రతాప్, పాణ్యం : గత రాత్రి సంభవించిన భారీ ఈదురు గాలులు వర్షానికి చేతికి వచ్చిన మామిడి పంట కాస్త నేల రాలింది.ఇప్పటికే కౌలుకు సంబంధించి ఎనిమిది లక్షలు,రెండు లక్షలు పెట్టుబడితో సహా మొత్తం 10 లక్షలు ఖర్చు చేశాను. ప్రస్తుతం దాదాపు మూడు లక్షల మేర పంట నష్ట పోయాను. తక్షణమే ప్రభుత్వం ఆదుకొని, నన్ను నా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

కూటమి పార్టీలు జతకట్టినా.. ఎన్నికల్లో జగన్ చరిత్ర సృష్టిస్తాడు

విశాలాంధ్ర - నంద్యాల : కూటమి పార్టీలు జతకట్టినా, కుట్రలు కుతంత్రాలు చేసినా రానున్న ఎన్నికల్లో జగనన్న చరిత్ర సృష్టి స్తాడని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల మున్సి పాలిటీ పరిధిలోని 41వ వార్డులో కౌన్సిలర్ పున్నా రాజేశ్వరి, రెండో పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ పున్నా శేషయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కుమారుడు పోచా జనార్థన్ రెడ్డి, ఆర్టీఎం విద్యాసంస్థల చైర్మన్ మిద్దె శివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందరికి వివరిస్తూ ఎన్నికల కర పత్రాలను అంద జేశారు. ప్రచారంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. గజమాలలతో, పూలమాలతో హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించిన నాయకుడు జగనన్న మరోసారి చరిత్రను సృష్టిస్తాడని పేర్కొన్నారు. జేసీఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, చేన్న వెంక టేశ్వర్లు, చేన్న శ్రీనివాసులు, పుసులూరు శ్రీను, పాల్గొన్నారు.

ఆ.. అమాయకపు నవ్వులిక లేవు..

విశాలాంధ్ర - అవుకు : ఎంతో అమాయ కంగా అవుకు పట్టణంలో పలకరిస్తూ అందరిని నవ్విస్తున్న రాయసం శివరాం నవ్వులు ఇక లేవు. అనారోగ్యంతో బాధపడు తున్న శివరాంను చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు బుధవారం తెలిపారు. అవుకు పట్టణంలోని బస్టాండు, చల్లా చిన్నపరెడ్డి కాలనీ, సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో నవ్వుల శివరాం అంటే అందరికీ సుపరిచితుడే అంటే అతిశక్తి కాదు. శివరాం చిన్న తనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో అవ్వనే శివ రాం ఆలనా పాలన చూసేది. అమాయకంగా అందరిని రూపాయి మాత్రమే అడిగే శివరాం నవ్వులు, సరదాలు లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న పీఎం ఫౌండేషన్ నిర్వాహకులు పోతుల మురళీమోహన్ రూ.5 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. శ్రీకృష్ణదేవ రాయ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు కునుకుంట రామన్న ఆదేశాల మేరకు ఉపా ధ్యక్షుడు ఆల్వా కృష్ణమూర్తి, మండల సంఘం అధ్యక్షుడు కంపిలి నారాయణలు శివరాం మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంఘంలోని నిరుపేద కుటుంబ సభ్యులకు ఆపద సమయంలో ఆదుకోవడంలో బలిజ సంఘం ముందు ఉంటుందని వారు తెలిపారు. బలిజ సంఘం సభ్యులు ఈసీ, వార్డు సభ్యులు బలిజ బంధుమిత్రులు పాల్గొన్నారు.

జగన్, బాబులది పదవీ వ్యామోహమే

విశాలాంధ్ర -డోన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్ర బాబు నాయుడు ఇద్దరికీ పదవి వ్యామోహం తప్ప ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యం ఏమాత్రం లేదని, గడిచిన పదేళ్లలో ఆంధ్ర రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, నంద్యాల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్, డోన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామిలు అన్నారు. బుధవారం డోన్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణములో శ్రీరామ థియేటర్ నుంచి పాతబస్టాండ్ వరకు రోడ్డు షో నిర్వహించి, వెంకట నాయుని పల్లి, మల్లెంపల్లి గ్రామాలలో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకొని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక హెూదాపై మొదటి సంతకం

ఉండబోతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధే నేటికీ కనిపిస్తుందే తప్ప టీడీపీ, వైసీపీలు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. టీడీపీకి ఓటేసినా, వైసీపీకి ఓటేసినా నరేంద్ర మోడీకి వేసినట్టేనన్నారు. డీసీసీ ఉపాధ్యక్షులు యు.జనార్దన్, బోయ రమణ, ప్రధాన కార్యదర్శి ఎమ్. నాగ సుబ్బయ్య, సీపీఐ మండల కార్యదర్శి పులి శేఖర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బి. నారాయణ, డీసీసీ కార్యదర్శి సి.నాగరాజ్, సహాయ కార్యదర్శి లోక్ నాథ్, డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.శేఖర్ యాదవ్,డోన్ మండల అధ్యక్షులు వి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపుకు సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : వైసీపీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఆ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, గెలుపునకు అందరూ కృషి చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీసాయి సదన్ నందు ఎమ్మార్పీస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతున్నదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత లభిస్తున్నదన్నారు. బనగానపల్లి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి గెలుపునకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు అందరూ కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కృష్ణయ్య, ఆర్ నాగుసంజీ తదితరులు పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం తీవ్ర నష్టదాయకమని, తక్షణమే, దీనిని రద్దు చేయాలని టీడీపీ మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం టీడీపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టంతో ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందన్నారు. ఆ చట్టం ద్వారా భూ యాజమాన్య హక్కులను అన్యాక్రాంతం చేసేలా ఉన్నాయన్నారు. ప్రజల ఆస్తులను వైసీపీ నేతల వరం చేసేందుకే జగన్ కుట్రపన్నారని ఆరోపించారు. రైతాంగానికి వ్యతిరేకంగా ఉన్న ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హరిచంద్రా రెడ్డి,ఈదుల ప్రతాప్‌రెడ్డి,టిఎన్ఎల్ పుల్లయ్య, బ్రహ్మం, నరసింహ్మారెడ్డి, నర్సిరెడ్డి, చంద్రశేఖర రెడ్డి, విగ్నేశ్వరరెడ్డి, శంకర్ రెడ్డి, సింహాద్రి, నాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ అభివృద్ధిని మరచిన వైసీపీ, టీడీపీలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధిని వైసీపీ, టీడీపీలు మరిచారని ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ బాష అన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంట, దొర్నిపాడు మండలంలో ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బరగోడ్ల హుస్సేన్ బాష ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెస్లీ, శిరివెళ్ల మండలం అధ్యక్షులు పసుపులేటి లక్ష్మీనరసింహుడు, రుద్రవరం మండలం అధ్యక్షులు శ్రీనివాసులు, డీసీసీ కార్యదర్శులు మహబూబ్ బాష, నజీర్ బాష, సిరివెళ్ల మండలం కన్వీనర్ సలీం, వీరేష్ యాదవ్, ఆసిఫ్, అన్వార్, బాష, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయమందించిన గ్రామ ఉపసర్పంచ్

విశాలాంధ్ర -బనగానపల్లె: మండలంలోని యాగంటి పల్లె గ్రామానికి చెందిన చాకలి రాముడుకి షుగర్ వల్ల రెండు కాళ్ళను తీసివేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ఉప సర్పంచ్ మౌలిశ్వర్ రెడ్డి చాకలి రాముడుకి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సూపర్ సిక్స్ పథకాలలను ఇంటింటికి వివరించి బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. గ్రామంలోని టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

విశాలాంధ్ర- ఉయ్యాల వాడ: మండలంలో మంగళ వారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. 29.08 ఎంఎం వర్షపాతం నమోదైంది. ఉన్నట్లుండి రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తారు వర్షం కురిసింది. రెండు నెలలుగా ఎండ తీవ్రతతో ఉక్కపోతతో అల్లాడి పోతున్నారు. ఈ వర్షంతో కాస్త ఉపశమనం కలిగించింది.

ఎన్నికల ముందు వైసీపీకి షాక్

విశాలాంధ్ర -బనగానపల్లె: సంజామల మండలం అల్వాకొండ గ్రామానికి చెందిన చిన్నబాబు ఆధ్వర్యంలో వైసీపీ మాజీ సర్పంచ్ అరికట్ల వేణుగోపాల్ రెడ్డి, బూత్ కన్వీనర్ అబ్దుల్ రహీం, నరసయ్య, రామయ్య స్థానిక టీడీపీ కార్యాలయంలో బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామన్నారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి ఏంటో చూపిస్తా

విశాలాంధ్ర-అవుకు : గతంలో తాను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మరోసారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని బనగాన పల్లి మాజీ శాసనసభ్యుడు బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని కోనాపురం, మెట్టు పల్లి, అవుకు గ్రామాలలో టీడీపీ రాష్ట్ర కార్య దర్శులు చల్ల విజయ భాస్కర్ రెడ్డి, కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, గూడాల సోదరులు ప్రతాప రెడ్డి, మురళీధర్ రెడ్డి, మోట్ల రామిరెడ్డిలతో కలిసి ప్రజాగలం కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను శాసనసభ్యుడిగా ఉన్న 2014-2019 కాలంలో తనకు ఎలాంటి మెజార్టీ ఇవ్వకపోయినా కోనాపురం గ్రామంలో 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మించానని అన్నారు. తర్వాత ఐదు సంవత్సరాల కాలం శాసనసభ్యుడిగా ఉండి సొంత గ్రామాలుగా చెప్పుకుంటు కోనాపురం కేవలం 17 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారని అన్నారు. ముఖ్యంగా యువత తమ ఓటుతో అభివృద్ధి బాటలు వేసుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్య నిషేధం చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి నకిలీ మద్యంతో ప్రజల ఆరోగ్యాలను చెడగొట్టారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో టికెట్‌లేని ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి,వంగల పరమేశ్వర్ రెడ్డి, కాటసాని చిన్నపరెడ్డి, గూడాల రామకృష్ణారెడ్డి, వెంకటరమణ నాయక్, దంతెల రమణ, తిక్కన్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపు కోసం భూమా కిషోర్ రెడ్డి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ వైసీపీ అభ్యర్థి గంగుల బ్రిజేంద్ర రెడ్డి గెలుపు కోసం తాలూకా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి గత కొన్ని రోజులుగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. భూమా కిషోర్ రెడ్డి బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని అభ్యుదయ కాలనీ, సద్దాం కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, సచివాలయ వ్యవస్థను గ్రామాలలో ఏర్పాటు చేయడం ద్వారా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగవలసిన పని లేకుండా ప్రజలకు అన్ని సౌకర్యాలు ఆయా గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. మరింత పెద్ద ఎత్తున మనకు మంచి జరగాలంటే వైసీపీ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరిగిందని అందుకే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ వైకాపా అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి లను భారీ మెజారిటీలతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ ఆజాద్, సిద్ధం రెడ్డి నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో టీడీపీకి జోష్

విశాలాంధ్ర - నంద్యాల : సూపర్ సిక్స్ పథకాలతో టీడీపీకి జోష్ పెరిగిందని, టీడీపీకితోనే

రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీకి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణం 40వ వార్డు గాంధీ చౌక్, బంగారు అంగళ్ళ విధి, బైర్మల్ విధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు మాట్లాడుతూ టీడీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్, పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరిల గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. నంద్యాల పట్టణ టీడీపీ అధ్యక్షుడు మనీయార్ ఖలీల్ అహ్మద్, 40 వార్డ్ టీడీపీ నాయకులు మహ్మద్ పర్వేజ్, మహ్మద్ రఫీ, దర్గా జఫర్, జాకీర్, అబ్బాస్, పఠాన్ జాకీర్, కౌన్సిలర్ మాబువలి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర -రుద్రవరం: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గంగుల బిజేంద్ర రెడ్డి బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. వైసీపీ సీనియర్ నాయకుడు గంగుల మనోహర్ రెడ్డి భూమ కిషోర్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షోలో మందలూరు, చిలకలూరు, పేరూరు రుద్రవరం గ్రామాలకు చెందిన ప్రజలు పూలమాలతో స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. మండల కేంద్రంలోని అమ్మవారి శాల, నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటుచేసిన సభలో వైసీపీ అభ్యర్థి గంగుల బిజింద్రారెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించినందుకు ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించడం జరిగిందని, ప్రస్తుతం జరగబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను సమృద్ధిగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యేగా తనకు ఎంపీ అభ్యర్థిగా నిలబడిన పోచ బ్రహ్మానంద రెడ్డికి ఒక ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈయన వెంట ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు ,ఎంపీటీసీలు, గృహ సారథులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మరోసారి జగనన్నను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-నందికొట్కూరు : రాష్ట్ర అభివృద్ధి కోసం మరొకసారి జగనన్నను ఆశీర్వదించాలని ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. బుధవారం నందికొట్కూరు మండల పరిధిలోని దామగట్ల, బిజినవేముల, నాగటూరు, కొణిదెల గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే లబ్బీ వెంకటస్వామి, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ తో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జరిగే ఎలక్షన్లలో అమలు చేయలేని దొంగ హామీలు చెప్పి రాష్ట్ర ప్రజలను ఓట్ల కోసం మోసం చేస్తున్నారన్నారు. అదేవిధంగా బీజేపీతో చేతులు కలిపి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు చంద్రబాబు పూనుకున్నారన్నారు. నందికొట్కూరు నియోజవర్గంలో కొన్నివేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధారా సుధీర్‌ను, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్, నాగటూరు సర్పంచ్ చెవుల సుజాతమ్మ, వైసిపి నాయకులు కొణిదెల ఎంపీటీసీ చందమాల సురేష్, అయ్యన్న, గోవుల శేషన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం మత్తులో దాడి.. యువకుని పరిస్థితి విషమం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రతాప్ థియేటర్ వద్ద ఒక యువకున్ని అతి దారుణంగా నడిరోడ్డుపై గొంతు కోసిన సంఘటన సంచలనం సృష్టించింది. యువకుని పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వివరాలకు వెళ్తే నంద్యాల పట్టణంలోని యువకులు ధర్మ బార్ అండ్ రెస్టారెంట్లో మద్యం తాగి బార్‌లో పనిచేస్తున్న వారిపై బీరు బాటిల్ తో దాడి చేశారు. అనంతరం ముగ్గురు యువకులు

మద్యం మత్తులో రోడ్డుపై హల్చల్ చేస్తూ ప్రతాప్ థియేటర్ వద్ద ఉన్న షేక్ బాబా ఫక్రుద్దీన్‌పై కత్తి తీసుకొని నడిరోడ్డుపైన గొంతు కోసి అక్కడి నుంచి పారిపోయారు. అక్కడ ప్రజలు అందరూ చూస్తున్నారు తప్ప నడిరోడ్డుపై గొంతు కోస్తున్న ఒక్కరు కూడా కాపాడాలని ప్రయత్నం చేయలేదు. అయితే రోడ్డుపై రక్తం మడుగులో పడి ఉన్న షేక్ బాబా ఫక్రుద్దీన్ ను స్థానికులు వెంటనే ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

Declaration about criminal cases Format C-1

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: Brijendra Reddy Gangula
S/o Prabhakar Reddy Gangula
His postal address H. No.7-4-62/1, Balaji Nagar, Allagadda Town and Mandal, Nandyal District, Andhra Pradesh, Pin Code-518543.

Name of political party:
YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
(Independent candidates should write "Independent" here)

Name of Election A.P. Assembly Elections -2024

"Name of Constituency: **134-Allagadda Assembly Constituency.**

I,. Brijendra Reddy Gangula. (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminalantecedents:

(A) Pending criminal cases

Sl. NO.	Name of court	Case NO. And date	Status of Case (e)	Section (s) of Acts concerned and brief description offences (s) of
1	JFCM Court Allagadda	FIR No 75/2019 of Allagadda Rural PS	FIR No 76/2019 of Allagadda Rural PS	FIR No 79/2019 of Allagadda Rural PS
2	JFCM Court Allagadda PRC of Special Mobile Court Kurnool	FIR No 75/2019 of Allagadda Rural PS, JFCM Court Allagadda PRC 4/2014 on the file of Special Mobile Court Kurnool.	Crime NO 76/2019 JFCM Court Allagadda	Crime No 79/2019 of Judicial First class magis-trate court, Allagadda
3	JFCM Court Allagadda	Sec 147,148, 84,326, 332, 353, 307,188 R/w 149 IPC	Sec 147, 148, 323, 307 R/w 149 IPC	Sec 147, 148, 323, 307 R/w 149 IPC
	Not applicable	Not applicable	Not applicable	Not applicable
	Not applicable	Not applicable	Not applicable	Not applicable

(B) Details about cases of conviction for criminal offences

Sl. NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
	Not applicable	Not applicable	Not applicable
	Not applicable	Not applicable	Not applicable
	Not applicable	Not applicable	Not applicable

Brijendra Reddy Gangula
Contesting Candidate YSRCP
134-Allagadda Assembly Constituency

Format C-2

Decl

(Asper the judgme ... preme
Court in WP (Civil

Name of Political I
YUVAJANA SRA
* Name of Electio
Name of State/UT:

Sl. No.	Name of Constituency						...about f for ...ences
1	ALLAGADDA						Not appli cable
	Not appli cable	Not appli cable	Not appli cable				
	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable
	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable

Brijendra Reddy Gangula
Contesting Candidate YSRCP
134-Allagadda Assembly Constituency

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి- సీపీఐ

విశాలాంధ్ర-కల్లూరు : నగరంలోని స్థానిక 29వ వార్డ్ రామచంద్రయ్య నగర్ ఇండియా కుటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బిజెపిని కరుడుగట్టిన ప్రజా వ్యతిరేక బిజెపిని ఇంటికి పంపడానికి దానికి అడుగడుగునా మద్దతుగా నిలుస్తున్న. నిరంకుశ వైసీపీ , తెలుగుదేశం కూటములను ప్రజలు ఓడించి నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేసే సిపిఎం పార్టీ పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి డి గౌస్ దేశాయ్, పార్లమెంటు అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ లను గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఎం పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ 2004 ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ కర్నూల్ నగరానికి 32 వేల ఇళ్ల పట్టాలు ఇప్పించడం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేసి నగరంలో 13 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి మంచినీటి సమస్య పరిష్కారం చేశారు. ముందు చూపుతో మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం కోసం స్థలాన్ని సేకరించి పెట్టిన అప్పటినుండి ఇప్పటిదాకా ఎన్నికైన ఎమ్మెల్యేలు మంచినీటి సమస్య గురించి కానీ అర్బన్ ప్రాంతంలో కనీసం ఒక రోడ్డు గానీ కాలువ నిర్మాణం కానీ చేయలేదని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థి గౌస్ దేశాయ్ అనే నాకు ఓటు వేసి వేయించి గెలిపిస్తే పాణ్యం అసెంబ్లీని అభివృద్ధి చేసి చూపిస్తానని ఇండ్లు లేని పేదలందరికీ ఇల్లు నిర్మించే లాగా కృషి చేస్తానని, ప్రభుత్వ స్థలాల్లో కొట్టాలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు వచ్చేలాగా కృషి చేస్తానని, నిరంతరం ప్రజలు ఏ సమస్యతో బాధపడితే అక్కడికెళ్లి వారికి మద్దతుగా నిలుస్తానని అందుకే మీ ఓట్లన్నీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు వేసి వేయించి గెలిపించాలని కోరారు. అలాగే దుర్మార్గమైన బిజెపిని ఇంటికి పంపడానికి ఇండియా వేదిక ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ కు ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర నాయకులు జీ రామన్న, జేఎన్ శేషయ్య మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో దుర్మార్గమైన పాలన కొనసాగుతుంది కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెడుతున్న ప్రజలపై ఎన్నడూ లేనన్ని భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే అన్ని బిల్లులకు రాష్ట్రంలోని వైయస్సార్సీపి తెలుగుదేశం ఎంపీలు మద్దతుగా నిలుస్తున్నారని చివరికి మణిపూర్ మరణ హోమంలో మహిళలకు రక్షణగా నిలవాలని అవిశ్వాస తీర్మానం పెడితే మోదీకి మద్దతుగా ఓటేశాయని అందుకే క్రిస్టియన్ ముస్లిం మైనార్టీ సోదరులు ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహ శాఖ సెక్రెటరీ రామాంజనేయులు గారు అలాగే వీకర్ సెక్షన్ కాలనీ నుండి అన్వర్ రహిమాన్ సీపీఐ నగర కార్యవర్గ సభ్యుడు నాగరాజు గారు సీపీఐ ముజఫర్ నగర్ గురించి రజీయ, సీపీఐ కస్తూరి నగర్ శాఖ నుండి కాజా ,మున్ని ,సత్యాలు ,సీపీఐ సీనియర్ నాయకులు గిడ్డయ్య ఆచారి , సిపిఎం నాయకులు నగేష్ ,ఏసు సీపీఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించండి అభివృద్ధి చేస్తాం- పి.రామచంద్రయ్య

పత్తికొండ:జిల్లా కార్యదర్శితో కలిసి ప్రచారం చేపట్టిన అభ్యర్థి

వెల్దుర్తి: ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ నేతలు

తుగ్గలి: ఓటేయాలని మహిళలను కోరుతున్న రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమిని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామని అసెంబ్లీ అభ్యర్థి పి.రామ చంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చిన్నహుల్తిలో ఇంటింటికి తిరిగి విస్త తంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా కూటమిని గెలిపించినట్లయితే నియోజకవర్గ అభివృద్ధితోపాటు హంద్రీనీవా ద్వారా 106 చెరువులకు నీళ్ల నింపుతామన్నారు. కుడి, ఎడమ కాలువ పనులను పూర్తిచేసి పంట పొలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్యను గెలిపించండి

ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్యను గెలిపించాలని ఉమ్మడి కర్నూలు జిల్లా సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి. భీమ లింగప్ప ఓటర్లను కోరారు. బుధవారం పట్టణంలోని 1,2 వ వార్డుల్లో సీపీఐ నాయకులు విస్తృతంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాఉద్యమ నాయకుడు రామచంద్రయ్యను గెలిపించినట్లయితే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూలు ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లాసమితిసభ్యులు కృష్ణయ్య, పెద్దఈరన్న, గుండు భాష, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమితోనే దేశ భవిష్యత్తు

వెల్దుర్తి: బీజేపీని ఓడించడం ద్వారానే దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమవుతుందని దేశ, రాష్ట్ర భవిష్యత్తు ఇండియా కూటమి ద్వారానే గాడిన పడుతుందని ఎన్నికల్లో ఇండియా కూటమిఅభ్యర్థులను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎస్.రంగ నాయుడు, కర్నూలు జిల్లా కార్యవర్గసభ్యులు జి.చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు.బుధవారం ఇండియా కూటమి సీపీఐ పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి పి. రామచంద్రయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలోని గువ్వలకుంట్ల, గోవర్ధనగిరి, చర్లకొత్తూరు, బోగోలు, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీపీఐనాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకిక ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఏర్పడిన ఇండియాకూటమిలో భాగంగా కాంగ్రెస్కు వామ పక్షాలు సంపూర్ణ మద్దతిస్తుందన్నారు.ఇండియా కూటమికి ఓటు వేయడమంటే ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోరుకోవడ మేనన్నారు. ఈనెల13న జరిగే ఎన్నికల్లో పత్తికొండనియోజకవర్గ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి పి రామచంద్రయ్య ని, కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపుల్ల యాదవును హస్తం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ,కర్నూలు జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు డి.సోమన్న, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు సూర్యప్రతాప్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటా రాముడు, దళిత హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ,మహిళా సమాఖ్య నాయకురాలు సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న సీపీఐ శ్రేణులు

తుగ్గలి:ఇండియా కూటమే అధికారంలోకి వస్తుందని పత్తికొండ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి పి రామచంద్రయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఇండియా కూటమి ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈపథకాలతో ప్రతిఒక్కరికి లబ్ధి చేకూరుతుందని రామచంద్రయ్య తెలిపారు. ఇండియా కూటమి పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి మండల సీపీఐ నాయకులు ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్, మద్దిలేటి శెట్టి, నబి రసూల్‌లు మాట్లాడుతూ ఈపథకాల ద్వారా మహిళలు, యువత, విద్యార్థులు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇండియా కూటమిఅధికారంలోకొస్తే రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి దూసుకెళుతుందని వివరించారు. కేంద్రంలో కాంగ్రెస్ సహకారంతో రాజధాని,పోలవరం పనులు పూర్తవుతాయని గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికలలో పత్తికొండ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి పి రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు,ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు ఓటేసి ఇండియా కూటమి పార్టీను అధికారంలోకి తీసుకురావాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. వారి వెంట నాయకులు నరసింహులు, కారుమంచి, పాపన్న, తుగ్గలి మండల అధ్యక్షుడు సుల్తాన్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒకసారి చేసిన తప్పును మళ్లీ చేయకండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : చేనేతలు ఒక్కసారి చేసిన తప్పు మళ్ళీ చేయకండి వైసీపీఅభ్యర్థి బుట్టా రేణుక చేనేతలను కోరారు. బుధవారం చేనేతల ఆత్మగర్జన సభలో ఆమె మాట్లాడుతూ 1989లో యం.ఎస్. శివన్న స్వల్ప మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓడిపోయారు. అప్పటి నుండి ఇప్పటివరకు చేనేతలు ఎంతవెనుకబడ్డాము ఒక్కసారి ఆలోచించాలన్నారు. పట్టణంలోని తేరుబజార్ నందు 1,2,34 వార్డులు, సంజీవ్ నగర్ దగ్గర 32,33, వార్డులు, యం.ఎస్ నగర్ దేవాలయం దగ్గర 31,30, వార్డుల్లో చేనేతల ఆత్మగౌరవ గర్జనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. తిరిగి 34 ఏళ్ల తర్వాత ఈ అవకాశాన్ని మీరందరూ తనకు ఒక అవకాశం ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో చేనేతల సమస్యలను గళం విప్పుతానని, తాత మాచాని సోమప్ప మాదిరిగా ఎమ్మిగనూరుకి సేవ చేసుకుంటానన్నారు. ఎమ్మిగనూరును ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతానని, చేనేతలు ఒకే తాటిపై నిలబడి ఓటు వేసి వేయించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ చైర్మన్ వై.రుద్రగౌడ్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు బి.ఆర్ బసిరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిత్ర కీటకాలకు ఎఫికాన్ అనువైనది -బిఎఎస్ఎఫ్

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు: భారతీయ రైతులకు ఎఫికాన్ సహాయపడుతుంది. లక్ష్యంకాని జీవరాశులు, మిత్రకీటకాలకు ఎఫికాన్ అత్యంత అనువైనదని గిరిధర్ రణువ, బిజినెస్ డైరెక్టర్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్, బిఎఎస్ఎఫ్ ఇండియా పేర్కొన్నారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిఎఎస్ఎఫ్ అగ్రి కల్చరల్ సొల్యూషన్స్ సిమోన్ బర్గ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ స్ట్రాటజిక్ మార్కెటింగ్, బిఎఎస్ఎఫ్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్ డా.మార్కో గ్రొజ్‌దానోవిక్‌లతో కలిసి వారు మాట్లాడుతూ ఆసియా పసిఫిక్ వ్యూహానికి అనుగుణంగా ప్రత్యేక పరిష్కారాలను బిఎఎస్ఎఫ్ అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రతిఒక్కటీ వ్యవసాయంపై ప్రేమతోనేనన్నారు.భూమిపై కీటకాల నుంచి పంటలను రక్షించడం, ఉత్పాదకత పెంచడమే భారీ సవాలును విజయవంతంగా ఎదుర్కొనేందుకు సహాయ పడుతుందని తాము భావిస్తున్నామని, అందుకు మా నైపుణ్యాన్ని వినియోగిస్తామని పేర్కొన్నారు. అంతర్వాహిక గుణాలు, కొత్తపంట వృద్ధికి సైతం ఎఫికాన్ సుదీర్ఘకాలం అవశేష నియంత్రణ ఇస్తుందని, రసం పీల్చు కీటకాలను అదుపుకు బిఎఎస్ఎఫ్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తోందన్నారు. పత్తి,కూరగాయలు లాంటి పలు రకాల పంటల్లో చీడ పీడలపై సమర్థవంతంగా, సుదీర్ఘకాలం రక్షణ కల్పించేందుకు **'ఎఫికాన్'** యొక్క ఈ మైలురాయి ప్రపంచవ్యాప్తంగా రైతులకు సహాయపడే కీటకనాశిని పోర్టుఫోలియోను అభివృద్ధి చేయాలన్న మా లక్ష్యానికి సపోర్టు చేస్తుందన్నారు. సమర్థవంతమైన, స్థిరమైన పరిష్కారాలను రైతులకు ఇవ్వడం ద్వారా మేము పర్యావరణంపై ప్రభా వాన్నితగ్గిస్తూనే ఆహారం కోసం పెరుగుతున్న డిమాండ్ తీర్చడానికి వారికి సపోర్టు చేయ గలమని తాము రూఢిపరచుకున్నామన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ట్రైని కలెక్టర్

విశాలాంధ్ర-క్రిష్ణగిరి: మండల కేంద్రమైన క్రిష్ణగిరి మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ట్రైనీ కలెక్టర్ కళ్యాణి బుధవారం పరిశీలించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో కొన్నిమోడల్ పోలింగ్ కేంద్రాలుగా తీసు కొని ఎన్నికలకు సంబంధించిన వసతులను సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఓట్లు వేసే వాళ్లకు పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కొన్ని కేంద్రాలను మోడల్గా తీసుకొని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

నియోజవర్గ అభివృద్ధి జై భారత్ పార్టీతోనే..!

విశాలాంధ్ర- ఆలూరు : నియోజకవర్గంలోని జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రొఫెసర్ షేక్షావలి బుధవారం ఆదిత్య హోటల్లో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగానియోజకవర్గంలోని 177 గ్రామాలు 106 పంచాయితీలు ఆరు మండలాలు ప్రచారం పూర్తి చేసుకున్న సందర్భంగా వారు చెబుతూ గ్రామాల్లో తమకు బ్రహ్మరథం పడుతుండటం హర్షించదగ్గ విషయమన్నారు.గడపకు వెళ్ళితే ప్రధానంగా నగరడోను జలాశయం,వేదవతి ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. దేవనకొండ మండలానికి గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి పైప్‌లైన్ ద్వారా నీరు అంచాలని, తాగునీటి, డ్రైనేజ్, గ్రామీణ రోడ్లు పూర్తిగా అధ్వానంగా ఉన్నాయన్నారు. తాను గెలిచిన 6 నెలల్లో మీ సమస్యలు తీరుస్తానని చెప్పారు. ప్రజా సేవకై నేను ఎల్లప్పుడు కృషి చేస్తానని, స్వ ప్రయోజనాలకు రాజకీయాల్లోకి రాలేదని, నేను మీకోసమే వచ్చానని చెప్పారు. టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి వేయిస్తూ అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ప్రొఫెసర్ షేక్షావలి కోరారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు, అంజి, రాము, వెంకటేశు, లక్ష్మన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిని అభివృద్దే చేయకుండ గాలికొదిలేశారు-రమేష్ యాదవ్

విశాలాంధ్ర-ఆదోని : ఎంతో ఘన చరిత్ర కలిగిన ఆదోని మున్సిపాలిటీని అభివృద్ధి చేయకుండ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి గాలికొదిలేశారని కాంగ్రెస్ అభ్యర్థి రమేష్‌యాదవ్ విమర్శించారు. బుధవారం ప్రచారంలోభాగంగా సీపీఐ, సీపీఎం నాయకులతో కాంగ్రెస్ అభ్యర్థి రమేష్‌యాదవ్‌కలిసి కల్లుబావి, శంకర్‌నగర్, వైఎస్సార్‌నగర్, సీఆర్ నగర్, భీమిరెడ్డి కాలనీ, క్రాంతినగర్ మండల పరిధిలోని బైచిగేరి, పెద్దపెండేకల్లు గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి ఓటు వేయించాలని కోరారు. వైసీపీలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను రాజకీయంగా ఎదగనియ్యరని, అందుకే పార్టీని వీడి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. వైసీపీప్రభుత్వంలో ఇసుక, గరుసు, మద్యం మాఫియా నడుస్తోందని విమర్శించారు.ఆదోనిలో బీజేపీ, వైసీపీ నాయకులను నమ్మేస్థితిలో ప్రజలు లేరని, ప్రజ లందరూ నిశ్శబ్ద ఓటింగ్ చేసేందుకు సిద్ధమయ్యారని చెప్పుకొచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తోందని రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అవుతారని, దేశంతో పాటు రాష్ట్రానికి అభివృద్ధి పథంలో నడుపుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2లక్షలు రైతు రుణమాఫి, పేదింటి మహిళలకు ఏడాదికి రూ.లక్ష, రాష్ట్రానికి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా, ఉచిత విద్య, రూ.4వేలు పెన్షన్ అందజేస్తారని, కావున ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అజయ్‌బాబు, లక్ష్మిరెడ్డి, సుదర్శన్, కల్లుబావి రాజు, శేక్షావలి, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కర్నూలును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా ఏ.ఎండి. ఇంతియాజ్

విశాలాంధ్ర-కర్నూలుసిటీ :కర్నూలు ఎమ్మెల్యే గా తనను గెలిపిస్తే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.ఎండి.ఇంతియాజ్‌తెలిపారు. బుధవారం నగరంలోని స్థానిక ఎన్.ఆర్. పేట నందు చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన వైసీపీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.ఎండి. ఇంతియాజ్,కర్నూలుఎంపీ అభ్యర్థి బి.వై. రామయ్య,కోడుమూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్, జిల్లా వైసీపీ అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏ.ఎండి. ఇంతియాజ్ మాట్లాడుతూ కర్నూలును ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతానన్నారు. న్యాయవాదుల కోసం జగనన్న ఎంతో చేశారన్నారు. కర్నూలుకు లోకాయుక్త, నేషనల్ యూనివర్సిటీ కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటించారని ఆయన గుర్తుచేశారు. కర్నూలును అభివృద్ధి చేసుకోవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పుల్లారెడ్డి, సువర్ణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి ఉమ్మడి కర్నూలు జిల్లా వైసీపీ బీసీ సెల్ కోఆర్డినేటర్



విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: ఉమ్మడి కర్నూలు జిల్లా వైసీపీ బీసీ సెల్ కో-ఆర్డినేటర్ జి.నాగరాజు యాదవ్ బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టి.జి భరత్ సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుండి తాను పార్టీలో ఉన్నప్పటికీ అవమానాలే పడ్డానన్నారు. వైసీపీలో బీసీలకు ప్రాధాన్యత లేదన్నారు. ప్రజాసేవ కోసం పరితపిస్తున్న టి.జి భరత్ నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. టి.జి.భరత్ విజయానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుండి ఉన్న నేతలకు సైతం అక్కడ న్యాయం జరగ లేదన్నారు.ఎస్సీ,ఎస్టీ, బీసీలకు న్యాయంచేస్తామని చెప్పుకుంటున్నారే కానీ చేతల్లో మాత్రం అందుకు విరుద్ధమన్నారు. పదవులిచ్చి పవర్ లేకుండా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ నుండి తమ పార్టీలోకి చేరుతున్న నాయకులు ఎలాంటి కండిషన్లు లేకుండా స్వచ్ఛందంగా వస్తున్నట్లు తెలిపారు. బీసీలంటేనే టీడీపీ అన్నారు.ఐదేళ్లలో జరిగిన పరిస్థితులు అందరూ గ్రహిస్తున్నారన్నారు.టీడీపీని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని టి.జి.భరత్ తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సిటీ సేవాదల్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీ, ప్రవీణ్, శేఖర్, సురేష్, ఇక్బాల్, వేణు, నాసిర్, మౌలాలి, ఖాదర్, ఇంతియాజ్, తదితరులున్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు జమీలా బేగం, తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోతామనే టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తారా..!

వైసీపీ తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులు జాగ్రత్త వదిలి పెట్టం

రానున్నది టీడీపీ ప్రభుత్వమే- టీడీపీ నేతల పునరుద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: రాష్ట్రంలోవైసీపీ ఓటమి పాలైతుందని భయంతో వైసీపీ నాయకులు టీడీపీపై దాడులకు తెగపడుతున్నారని, కొందరు అధికా రులు, పోలీసులు అధికారపార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, రాబోది టీడీపీ ప్రభుత్వమేనని.. చంద్రబాబు సీఎం కావడం ఖాయమని అధికారులు జా గ్రత్తగా ఉండాలని వారు ఎక్కడున్నా వదలమని టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి హెచ్చరించారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన టీడీపీ రాష్ట్రనాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీ సంజీవ కుమార్, ప్రబాకర్, జగదీష్‌గౌడ్, నాగేంద్రకుమార్‌లతో కలసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా తిక్కారెడ్డి, సోమిశెట్టిలు మాట్లాడుతూ ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై వైసీపీ గూం డాలు దాడులకు తెగబడి దాడులు చేస్తున్నారని విమర్శించారు. పోలీసు అధి కారులు తూతూ మంత్రంగా కేసులు పెట్టి కేసులు పెట్టి అధికారపార్టీ నేతలకు అండగా నిలుస్తున్నారన్నారు. దాడులపై రాష్ట్ర ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. బనగానపల్లెలోటీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధనరెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మపై వైసీపీ అభ్యర్థి కాటసాని తనయుడు దాడులకు తెగబడటం దారుణ మన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటుహక్కును ఉపయోగించుకోవాలన్నారు. రాయలసీమకు జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. అంతకుముందు సీఎంలుగా ఉన్న ఎన్టీ రామారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి,చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి,కిరణ్‌కుమార్‌లు ఎంతో మేలు చేశారని, జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న ఐదేళ్లలో రాయలసీమకు చేసింది శూన్య న్నారు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు తీసుకునాలేదన్నారు. కర్నూలుకు న్యాయ రాజదాని తెస్తామని ఏమి చేశారని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి రావడం, జగన్ జైలుకెళ్లడం, చంద్రబాబు సీఎం కావడం తథ్య మన్నారు. ఓటర్లందరూ విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు.

టీడీపీ నేతల విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-కోడుమూరు:నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో తెలుగుదేశంపార్టీ నేతలు కార్య కర్తలతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బుధవారం స్థానిక బీసీ కాలనీ, శాంతి నగర్, ఎస్సీ కాలనీ తదితర వీధుల్లో టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి సిబి లత, సీనియర్ నాయకులు కె.హేమాద్రిరెడ్డి, కేఈరాంబాబు,కె. మధు సూదన రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వీరేష్, పాండు, చందు, శ్రీను, సోమేశ్, నరేంద్ర, సురేష్, జనార్దన్, మధు వార్డు మెంబెర్ షఫీ పూల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం..!

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు.బుధవారం కర్నూలు నగరంలో అశోక్‌నగర్, బంగారుపేట ప్రాంతాల్లో సీపీఐ ఆధ్వర్యంలో ఇండియా కూటమిగా ఏర్పడిన కాంగ్రెస్, సిపిఎం,సీపీఐల మద్దతుగా ఈఎన్నికల్లో బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ జిలాని భాష, ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్‌లను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టడంతో పాటుగా హస్తంగుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన నగర ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం జిలానీ భాష మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లినవారికి వార్డుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు ఓట్లేసి గెలిపిస్తే మీసమస్యలు పరిష్కారమవుతాయని జిలానిబాష స్పష్టం చేశారు. ప్రచారంలో మాజీకార్పొరేటర్ గిడ్డమ్మ, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేతలు ఖాజహుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ కృష్ణరాజుదొర పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గవిగట్టు, పీకలబెట్ట, బాపులదొడ్డి, హులికన్వి, చిన్నతుంబలం, బాపురం గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రం, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మరుక్షణమే 9 గ్యారెంటీల పథకాలను అమలు చేసి అందరికీ మేలు చేకూరుస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికార వైసీపీ, ప్రతిపక్ష పార్టీ టీడీపీ గాలికి వదిలేశారని విమర్శించారు. మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్నారని, ప్రజా అవసరాలను తీర్చేడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, ఆనందరాజు, సయ్యద్ సోహైల్, నాగరాజు, ఫిలిప్, నరసప్ప, సీపీఐ నాయకులు, సిపిఎం నాయకులు తిక్కన్న, రాముడు, హనుమంతులు పాల్గొన్నారు.

పాణ్యంలో టీడీపీదే విజయం-గౌరు చరిత



విశాలాంధ్ర-కర్నూలు: పాణ్యం నియోజకవర్గంలో టీడీపీదే విజయమని పాణ్యంటీడీపీ అభ్యర్థి గౌరు చరితారెడ్డి అన్నారు. బుధవారం ఓర్వకల్లు మండలం పుడిచెర్ల, కేతవరం గ్రామల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని,ఈ రాక్షస పాలనకు చమరగీతం పాడాలని,రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. గ్రామాల్లో నిలిచిపోయిన పనులను ప్రారంభించి,అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌరు చరిత, ఎంపీ అభ్యర్థిగా శబరిలను గెలిపించాలని ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన అధ్యక్షులు చింతా సురేష్‌బాబు ఓటర్లను కోరారు.కార్యక్రమంలో పుడిచెర్ల గ్రామ నాయకులు మాజీ సర్పంచు శివుడు, తిరుపాలు, రాజన్న, జనసేన గ్రామ నాయకుడు రవి, కేతవరం నాయకులు నాగేశ్వరరెడ్డి, పరమేష్, వెంగన్న, బాలిరెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద్‌రెడ్డి, టీడీపీ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్రానికి అత్యంత ప్రమాదం

విశాలాంధ్ర-ఆలూరు : నియోజకవర్గం తుమ్మలబీడులో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్, ఎంపీ అభ్యర్థి నాగరాజులను గెలిపించలని అంగాస్కల్ హనుమంతరెడ్డి, కమ్మరచేడు మహేంద్రరెడ్డి తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సురేంద్రలు ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మమేకమై ఐదేళ్ళుగా నియోజకవర్గ అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని ఆరోపించారు. మీలో ఒకడినై వస్తా మీరు రండి కదలిరండి తెలుగుదేశం పిలుస్తోంది సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అధిక మెజార్టీతో మన అభ్యర్థులని గెలిపించుకొని అన్ని విధానాలుగా మన నియోజకవర్గం అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. నాయకులు కార్యకర్తలు ఎంపీటీసీ రమేష్ మాజీ సర్పంచ్ వెంకటేశం నరసప్ప అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 09, మే 2024

ఘనంగా అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల అధ్యక్షతన అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని మానవత్వాన్ని సజీవంగా ఉంచడం అనే థీమ్‌తో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ప్రసాద్ రావు, సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ శిరీష, నంద్యాల ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ వసుధరాణి, నంద్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావినూతల దుర్గప్రసాద్, రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ మారుతి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, తెలకపల్లి చైతన్య, డీఎఫ్ఓ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. మాత శిశు సంరక్షణ వార్డులో తల్లుల సౌకర్యార్థం గ్రీన్ మ్యాట్ ను ఏర్పాటు చేయడం, అలాగే వార్డులో రోగులందరికీ 2రకాల పండ్లు, బెడ్లు, మజ్జిగ పంపిణీ చేయడం, వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బంది పడకుండా వేసవి విడిది కేంద్రము, చలివేంద్రం ప్రారంభించారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు.

సజావుగా నిర్వహించేందుకు సదుపాయాలన్నీ కల్పించాం

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: జిల్లాలో మే 13న సజావుగా ఎన్నికలు నిర్వహించేలా పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ స్టేషన్‌లలో నిర్దేశించిన కనీస మౌలిక వసతుల ఏర్పాటు చేయడం తో పాటు వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల నియామకం, తగినంత పోలీసు బలగాలను నియమించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేలా తగిన చర్యలను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 2204 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ చే నిర్దేశించబడిన కనీస వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే ఉద్యోగులతో పాటు ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లను కూడా దృష్టిలో ఉంచుకొని అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీసం నీటి సౌకర్యంతో కూడిన రెండు టాయిలెట్‌లను ఏర్పాటు చేశామన్నారు. ర్యాంప్స్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ రోజున తాగునీరు, టేబుల్స్, చైర్స్‌తో పాటు షేడ్స్, బ్యారికేడింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, సమగ్ర శిక్ష, ఏపీ డబ్ల్యుడిసి, మున్సిపాలిటీలలో మున్సిపల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో ఈ మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో రాంపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్రెయిలీలిపితో కూడిన పోస్టల్ బ్యాలెట్‌ను నియోజక వర్గాలకు పంపడం జరిగిం దన్నారు.. వీల్ చైర్స్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని, పూర్తిగా నడవలేని వారి దివ్యాంగుల కోసం రవాణా సదు పాయం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఓటు హక్కు వినియోగించు కోవడానికి వచ్చే వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, గర్భిణీ స్త్రీలకు తగిన సహాయం అందించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, స్కౌట్స్, గైడ్స్ విభాగాల కు సంబంధించిన వారిని సహాయకులుగా ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియ జరిగేందుకు వీలుగా అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి ఒక కెమెరా, పోలింగ్ కేంద్రం వెలుపలి దృశ్యాలను వీక్షించ డానికి ఇంకొక కెమెరాను మొత్తం 2 కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 2204 పోలింగ్ స్టేషన్లలో 4408 కెమెరాలను ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. పోలింగ్ పర్యవేక్షణకు 318 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. మొబైల్ నెట్వర్క్ లేనిచోట కమ్యూనికేషన్ కోసం శాటిలైట్ ఫోన్లను కూడా వినియోగించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1866 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 338 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా తగిన పోలీసు బలగాలను కూడా మోహరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పేదల సంక్షేమమే వైసీపీ లక్ష్యం

విశాలాంధ్ర -కోడుమూరు: ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా ప్రతిఇంటికీ మంచి జరిగిందని, మీరందరూ మంచి మనసుతో ఆశీర్వదించండని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక ప్రజలను అభ్యర్థించారు. బుధవారం సాయంత్రం గోనెగండ్ల మండలంలోని లింగందిన్నె గ్రామంలో బోర్ వెల్స్ శేషిరెడ్డి,అలువాల ప్రమోద్ కుమార్ రెడ్డిలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి,ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వైసిపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ముందుగా లింగందిన్నె గ్రామానికి చేరుకున్న ఎమ్మిగనూరు అసెంబ్లీ అభ్యర్థి బుట్ట రేణుకకు బోర్ వెల్స్ శేశిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని వైసిపినాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుట్ట రేణుక మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ళుగా వైసీపీ ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నా,అవ్వాతాతలకు ప్రతినెలా ఒకటో తారీఖు ఉదయాన్నే పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ రావాలన్నా మళ్లీ వైసీపీ అధికారంలోకి రావాలని ప్రజలకు తెలిపారు.టీడీపీ అధినేత చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మి సైకిల్ కు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని సూచించారు.చంద్రబాబు ప్రకటించిన కూటమి మేనిఫెస్టోలో అన్నియు మోసాలేనని ఎద్దేవా చేశారు.పథకాల పంపిణీలో అవినీతి,అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ గుర్తు ఫ్యాన్ కు రెండు ఓట్లు వేయాలని కోరారు.ఎన్నికలలో వైసిపి ఎంపీగా బివై రామయ్య, ఎమ్మెల్యేగా బుట్టా రేణుకలకు ఓట్ల వేసి గెలిపించి, జగనన్నకు కానుకగా అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డి,రవి,కురువ కృష్ణ, మోహన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దమ్మీ ఈవీఎంతో ప్రచారం..

విశాలాంధ్ర - వెలుగోడు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే రూ.4 వేలు పింఛన్ టీడీపీ ఇస్తుందని సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపి అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. వెలుగోడు పట్టణంలోని సీపీ నగర్‌లో సూపర్ సిక్స్ పథకం కరపత్రాలతో, డమ్మీ ఈ వి‌ఎం తో ఈ నెల 13 జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి ని గెలిపించాలని కోరారు. మాజీ ఎంపిపి ఎల్లాల కృషుడు, మాజీ సర్పంచ్ కలాం, పాల శంకర్ రెడ్డి, మండ్ల శంకర్ రెడ్డి, డా.జాకీర్ హుస్సేన్, లింగమయ్య, బండెల రవి, రాందాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేసాం.. పట్టం కట్టండి

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆళ్ళగడ్డ నియోజక వర్గం అభివృద్ధి చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసామని, దీంతో వైసీపీకి మరోసారి పట్టం కట్టాలని వైసీపీ నాయకులు సిద్ధార్థరెడ్డి కోరారు. బుధవారం చాగలమర్రి పట్టణంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ టీడీపీ మాటలు నమ్మి సంక్షేమాన్ని,అభివృద్ధి ని దూరం చేసుకోవద్దని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసీపీ నియోజక వర్గ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ని,నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపిపి వీరభద్రుడు,జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ బాబూలాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,ఉపసర్పంచు సోహెల్, వైస్ ఎంపీపీ రఫి, కో-ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, చక్రం బీడీ షబ్బీర్, ఖాదర్ బాష, వార్డు సభ్యులు బ్రాందీన్, పెయింటర్ షరీఫ్, షబ్బీర్, ఆర్ఎస్ రమణ, నాగేంద్ర, ఐడియా బాబు, సుబ్రమాణ్యం, నారా ఓబులేసు, మనోహర్ రెడ్డి, షేక్షావలి, జల్సాగౌస్, బబ్లూ, ఇబ్రహీం, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని వానాల గ్రామంలో బుధవారం నంద్యాల జిల్లా టీడీపీ సోషల్ మీడియా కన్వీనర్ వెంకట రమేష్, మండల నాయకులు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ టీడీపీ ప్రవేశపెట్టిన ఆరోగ్యారెంటీలు ప్రజలకు వివరించారు. అమూల్యమైన ఓటును నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి, మరొక ఓటు నందికొట్కూర్ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలుడు, రాజగోపాల్, రామగోపాల్, మహేష్, చిన్న రంగస్వామి, రవి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ ,పుల్లయ్య, రమణయ్య, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా కాంగ్రెస్ ప్రచారం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండల పరిధిలోని కురుకుంద, కొట్టాల చెరువు, వడ్ల రామపురం, నల్లగాలువ, బాపనంతపురంలో అట్టహాసంగా ప్రచార కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఇస్మాయిల్ బాష ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రజలకు మనకి స్వతంత్రం వచ్చినప్పుడు నుండి ఉన్న ఒకే ఒక పార్టీ ఈ కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఆ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు స్వతంత్రం వచ్చినట్టు అంటూఅన్నారు దేశంలో అభివృద్ధి జరగాలన్న ప్రజలకు అన్ని విధాలుగా సేవలందించాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరలలో ప్రజలకు మాయమాటలు చెబుతూ ప్రజల మధ్యన కులాల పేరుతొ చిచ్చు పెడుతూ దుర్మార్గమైన రాజకీయాలు చేస్తున్నారన్నారు. అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి, వేయించి గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర - డోన్ రూరల్: అక్రమ మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవని టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం రాత్రి తానిఖీ చేస్తుండగా ఉడుములపాడు సమీపాన లక్ష్మి నరసింహ డాభా దగ్గర బోయదొడ్డి తిమ్మప్ప కర్ణాటక కు చెందిన ఒరిజినల్ ఛాయస్ డీలక్స్ విస్కీ 90 ఎంఎల్ టెట్రా పాకెట్స్ 384 స్వాదీనం చేసుకున్నామన్నారు. ఇతనికి ప్రతాప్ అనే వ్యక్తి సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.

రైతులకు సాగునీరు అందించకుండా దగా చేసిన అసమర్ధ ప్రభుత్వం : బీసీ ఇందిరా

విశాలాంధ్ర - బనగానపల్లె : రైతులకు సాగునీరు అందించకుండా వైసీపీ ప్రభుత్వం దగా చేసిందని బీసీ ఇందిరారెడ్డి అన్నారు. టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి మద్దతుగా బీసీ ఇందిరా రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సంజామల మండలంలోని ముదిగేడు, అల్వకొండ గ్రామలలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బీసీ ఇందిరా రెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిబంధనలు పేరుతో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిందన్నారు. ప్రతి పథకానికి అనేక నిబంధనలతో ప్రజలను వంచించింది వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ముదిగేడు గ్రామంలో వైసీపీ నాయకులు పొలాలకు గ్రావెల్ వేపిస్తామని వేయించలేదని, పైప్ లైన్స్ వేసి నీటి సమస్య తీర్చుతామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో బీసీ జనార్దన్ రెడ్డి రైతులకు సకాలంలో అందించి ఆదుకున్నది, బీసీ జనార్దన్ రెడ్డి గెలిచిన తర్వాత ఇళ్లు లేనివారికి ఇళ్ల స్థలం ఇచ్చి బిల్డింగ్స్ కట్టిస్తాము, పైప్ లైన్ వేసి నీటి కష్టాలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ గెలుపు తథ్యం

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్ గెలుపు తథ్యమని ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 29వ వార్డులో ముస్లిం మైనార్టీ వైసీపీ నాయకులు దౌలత్ భాష మహిళలు యువ కులతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటిని కూడా నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్ని వర్గాలకు ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి దగ్గరికి చేరుస్తున్నారన్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సారధ్యంలో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ మరియు ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డికి మీ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఈనెల 13న జరిగే ఎన్నికల్లో మెజారిటీతో గెలిపించాలని 29వ వార్డు ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో ఈఇమ్రాన్,మౌలాలి,సమీర్,మహబూబ్,మద్దిలేటి, షరీఫ్, మా భాష, మాలిక్, చాంద్ బాషా మహిళలు సాబేర, మున్ని, హసీనా, ఆయేషా తదితరులు తదితర మహిళలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న అజెండా..

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: సంక్షేమమే అజెండాగా పాలన కొనసాగిందని, దీంతో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తూ ఉన్నాయని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని మండల అధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ, ఎమ్మెల్యే సోదరి గంగుల అవంతిక రెడ్డి, ఎంపీ కోడలు పోచా శృతిలు అన్నారు. బుధవారం మండలంలోని తుడుమలదిన్నె గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి నంద్యాల ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గంగుల బ్రిజేంద్రారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్లు శింగిరెడ్డి దస్తగిరిరెడ్డి, సుబ్బారెడ్డి, సాగు నుండి సంఘం మాజీ చైర్మన్ అంబటి ఈశ్వరయ్య, రూపనగుడి గ్రామ సర్పంచ్ సోమశేఖర్ రెడ్డి, ముసాని శివానంద రెడ్డి, దుత్తల మీనాక్షి, పోచా రాధమ్మ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి.. సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి లు అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామంలో ప్రజా గళం రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం.. అభివృద్ధి కావాలంటే ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలన్నారు. తాలూకా జనసేన ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ జగన్ అధికారంలోకి వచ్చారన్నారు. ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. నవరత్నాల పేరుతో సంక్షేమం అంటూ మనకు పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచుకుంటున్నారన్నారు. ప్రజలు ఆలోచించాలని మంచికి పట్టం కట్టాలని మే 13న జరిగే ఎన్నికల్లో ఆళ్లగడ్డ తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ ను, నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తు పై రెండు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ ప్రజా గళం కార్యక్రమంలో లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి, మిద్దె రాంపుల్లయ్య పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి : టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దకడబూరు: భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని టిడిపి నాయకులు మీసేవ ఆంజనేయ, అంజి బుధవారం తహసీల్దార్ కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం - 22 లోని పలు ప్రతిపాదనలు రాష్ట్ర రైతాంగం మొత్తం తీవ్ర భయందోళనలకు లోనైందన్నారు. తాత, ముత్తాతలు, తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించిన స్వార్జితమైన భూములు, భవనాలు, ఇతర ఆస్తులపై ప్రస్తుత యాజమాన్య హక్కులు అతిసులువుగా అన్యాక్రాంతం కానున్నాయన్న సమాచారంతో అన్ని వర్గాల రైతులను తీవ్ర కలవరానికి, అశాంతికి గురి చేసిందన్నారు. ఈ చట్టంతో భూములు, భవనాలు ఇతర ఆస్తులు ప్రస్తుతం అనుభవంలో ఉన్న యజమానుల చేతుల్లో నుంచి వైసీపీ నేతల పరం చేసేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. కేంద్ర నీతి అయోగ్ ప్రతిపాదనలకు పూర్తి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించడానికి పూనుకొందన్నారు . ఇది పూర్తిగా రైతాంగ వ్యతిరేక చట్టం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వడ్డే పురుషోత్తం పాల్గొన్నారు.

మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తాం : నాగిని రవి సింగారెడ్డి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: నంద్యాల మండలం మిట్నాల గ్రామంలో వైఎస్సార్సీపీ ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి, ధరణి రెడ్డిలు బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలు హారతులతో పూలమాలతో ఘనస్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికల కరప్రతాలను అందజేశారు. ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ప్రచార పర్వం ముగింపు దశకు చేరుకుంటున్న పరిస్థితుల్లో అన్ని ప్రాంతాల్లో ఓటర్లను కలసి వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన మంచిని తెలియజేసి రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్సీపీని గెలిపించాలని కోరడం జరిగిందన్నారు. నంద్యాల నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని, మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి కొనసాగుతుందని పేర్కొన్నారు. తిరుపతి రెడ్డి, కొమ్మిరెడ్డి నందిరెడ్డి, పైరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కొమ్మిరెడ్డి మనిమోహన్ రెడ్డి, ఇప్పల గోపాల్ రెడ్డి, ఇప్పల రాజశేఖర్ రెడ్డి సర్పంచ్, ఇప్పల శివప్రసాద్ రెడ్డి, మంది పరమేశ్వర రెడ్డి, పాల శివరామి రెడ్డి, షేక్ మాలన్,మౌలాలమ్మ, నాగిరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా
తీర్చిదిద్దేది తరగతి గదులే

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : విద్యార్థులను దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దేది తరగతి గదిలేనని అలాంటి సమర్థమైన వ్యవస్థ కేంద్రీయ విద్యాలయం లోనే ఉందని గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాలు విద్యార్థులను దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దే విధంగా బోధన, శిక్షణ కార్యక్రమాలు ఉంటున్నాయని ఆయన వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తుకు నిజమైన పెట్టుబడులు వీరేనని ఆయన వివరించారు.ప్రస్తుతం వేసవి మండుటెండలు గతంలో ఎన్నడూ లేని విధంగా ఉన్నాయని ఇది కేవలం మానవ తప్పిదాల వల్ల జరిగిన పరిణామం అని వివరించారు. వాతావరణ కాలుష్యం మితిమీరి పెరిగిపోవడం వల్ల పర్యావరణం దెబ్బతిని ఓజోన్ పొర దెబ్బతిని వాతావరణ పరిస్థితుల్లో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఆయన వివరించారు. వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక ఆరోగ్య మెరుగుపడి చదువులోనూ రాణిస్తారని వివరించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల యోగ, ప్రాణాయామం వంటి ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నో అంశాలకు అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - నందికొట్కూరు : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్ అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూరు ఆర్థర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్‌ని గెలిపించాలని కోరారు. పగిడ్యాల నాయకులు జి.రమాదేవి, చిట్టి రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, రమణా రెడ్డి, జి.రాజు, జి.కళ్యాణ్, విజయ్, జ్ఞాన దీప్ రెడ్డి, పై పాలెం ఇనాయతుల్, 49 బన్నూరు జానీ, తమ్మడపల్లె ఫ్రాన్సిస్, ఇండియా కూటమి నాయకులు సీపీఐ(ఎం) నాగేశ్వరరావు, పి.పకీర్ సాహెబ్, వి.రామకృష్ణ, కే. వెంకటేశ్వర్లు, ఆర్లప్ప, ఏసేపు, భాస్కర్ పాల్గొన్నారు.

రొట్టెలు చేస్తే అభివృద్ధి జరగదు

విశాలాంధ్ర - డోన్ రూరల్: కోట్ల పొర పాటున గెలిస్తే డిల్లీ లేదా బెంగుళూరులో ఉంటారని గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్ర బోస్ అన్నారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో బోస్ మాట్లాడుతూ కోట్ల వర్గం హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. వలసల రామకృష్ణ పేరులోనే వలస అనే పదం ఉందని, ఆయన ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదన్నారు. అభివృద్ధి అంటేనే గుర్తుకు వచ్చే పేరు బుగ్గన అని, కోట్ల సుజాతమ్మ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ఇప్పుడు ఆమె రొట్టెలు చేసినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్లు కాదన్నారు. ధనుంజయ ఆచారి, లక్ష్మీ కాంతయ్య పాల్గొన్నారు.

బాబాయ్ గెలుపుకు అలుపెరగని బాటసారిలా..

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: ఆత్మకూరు మండలంలో బాబాయి గెలుపు కోసం అహర్నిశలు పాటుపడతానంటూ అలుపెరగని బాటసారి ప్రచారం చేస్తున్న బుడ్డా వైష్ణవి రెడ్డి ఆత్మకూరు మండలంలోని ఏకలవ్య నగర్ లో జనసేన యువనాయకులు అరుణ్ కుమార్ తో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల్లో మమేకమై శ్రీశైలం నియోజకవర్గంలో బాబాయిని గెలిపిస్తేనే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుంది అంటూ ప్రజలకు పేరుపేరునా అభివాదం తెలుపుతూ ముందుకు సాగుతుంది ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హబీబుల్లా,శ్యామ్, శ్రీరామ్, హుస్సేన్, శివ, భాష తదితరులు పాల్గొన్నారు